యువత మత్తును వీడాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి
- పాలమూరులో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

మహబూబ్‌నగర్‌లో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూలై 26: మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితం నాశనం చేసుకోవద్దని, యువత మాదక ద్రవ్యాల బారినపడకుండా దూరంగా ఉండాలని అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్ నుంచి తెలంగాణ కూడలి వరకు కలెక్టర్, ఎస్పీ జానకి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ కూడలిలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం చాపకింద నీరులా విస్తరిస్తున్నదని, పిల్లలు, యువతను లక్ష్యం చేసుకొని కొందరు దందా చేస్తున్నారని అన్నారు. మాదక ద్రవ్యాల బారినపడి యువత జీవితాన్ని, భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగంపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీసుశాఖ మాదక ద్రవ్యాల వినియోగం రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ జానకి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, రవాణా ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. ఈ కేసు నమోదైతే పదేండ్ల శిక్ష లేక జీవితఖైదు కూడా పడే అవకాశం ఉందన్నారు. అలాగే గంజాయి అమ్ముతున్నట్లు తెలిస్తే ప్రజలు డయల్ 100కి గానీ, జిల్లా కంట్రోల్ రూం నెంబర్ 87126 59360కు లేదా దగ్గరలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. పోలీసులకు ప్రజలు సహకరిస్తేనే అరికట్టగలమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎక్సైజ్ శాఖ ఆసిస్టెంట్ కమిషనర్ విజయ్ భాస్కర్‌రెడ్డి, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జరినాబేగం, క్రీడాశాఖల అధికారి శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, సీఐ అప్పయ్య, రెడ్‌క్రాస్ చైర్మన్ నట రాజ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బాలకార్మికులను గుర్తించాలి..

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 26: ఆకస్మిక తనిఖీలతో బాలకార్మికులను గుర్తించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం మహబూబ్‌నగర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బాలకార్మికులు, కౌమార బాలకార్మికులపై జిల్లాస్థాయి టాస్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. మండలస్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్‌పై గ్రామీణ ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. జిల్లాలో బాల కార్మికులను గుర్తించేందుకు కార్మిక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ అధికారులు సమన్వయంలో తనిఖీలు చేయాలన్నారు. జూలై 1నుంచి 31 వరకు వివిధ శాఖలు సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి తప్పిపోయిన, నిరాదరణకు గురైన, పనిలో ఉన్న బాలకార్మికులను గుర్తించాలని ఆదేశించారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు బాబురావు, కార్మిక శాఖ సహ కమిషనర్ స్వామి, డీఆర్‌డీవో నర్సింహులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కృష్ణ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పాండు, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ఛత్రూనాయక్ పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ తనిఖీ..

త్రైమాసిక తనిఖీలో భాగంగా బుధవారం కలెక్టర్ విజయేందిర బోయి కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించారు. రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపల ఉన్న ఈవీఎం, వీవీ ప్యాట్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తిరిగి సీల్ వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్‌డీవో నవీన్, ఎన్నికల డీటీ జాఫర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎస్పీ యోగేశ్ గౌతమ్, అధికారులు

మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ఎస్పీతో కలిసి అవగాహన ర్యాలీ ప్రారంభం

నారాయణపేట, జూన్ 26: మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి విద్యార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ యువత చదువుకునే వయసులో చెడు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో, మంచి ఆశయాలతో భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదక ద్రవ్యాలను సమూలంగా నిర్మూలించుటలో యువత పోలీసు వారికి సహకరించాలన్నారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ నెంబర్ 87126 71111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14446కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. అదేవిధంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, డీఎస్పీ లింగయ్య, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, డీపీఆర్‌వో రషీద్, సీఐలు శివశంకర్, రాంలాల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి లక్ష్మి

- జడ్చర్ల కోర్టు న్యాయమూర్తి లక్ష్మి

జడ్చర్ల, జూన్ 26: డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమికొడదామని జడ్చర్ల కోర్టు న్యాయమూర్తి లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని చిట్టెబోయిన్‌పల్లి వద్ద గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జడ్చర్ల కోర్టు న్యాయమూర్తి లక్ష్మి కూడా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో రోజురోజుకూ డ్రగ్స్‌కల్చర్ పెరిగిపోతుందని, విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు. న్యాయమూర్తి ముదషిర్ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం, విక్రయించడం నేరమన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య, సీఐ ఆదిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాములు, ప్రశాంత్, పురుషోత్తం, పాండు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలి

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, జూన్ 26 : ప్రతిఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీటీసీ సుగణ, వెంకటయ్య సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ రెడ్డి, అంజిల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, వెంకటేశ్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు తేవాలి

పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యేలు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 26: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిలిచిపోయిన పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు తెచ్చేందుకు కృషి చేయాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్‌రెడ్డిని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. బుధవారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన ఏపీ జితేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, మంత్రులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kalal Rakesh Kumar Goud S/o Edigi Thimmaiah Goud, age 35 years, Occ: Business, R/o H.No.4-5-72/1, Dhoolpet, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open Plot bearing No.50, admeasuring 216.66 Sq.Yrds., out of Sy.No.480E situated at Sri Raghavendra Real Estates, Brundavan Colony, Pallabuzur Grama Shivar, Narayanpet Dist., which is bounded as under: **East:** Male Nagamma Bhoomi, **West:** Plot No.52, **North:** Plot No.51, **South:** 20 Ft Road.

MALLIKARJUN B.A. LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ఒకటిన నంగారభేరి ఆవిర్భావ దినోత్సవం

నవాబ్‌పేట, జూన్ 26: జూలై 1న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించ తలపెట్టిన నంగారభేరి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి చందర్‌నాయక్ కోరారు. మండలంలోని కొల్లూరులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయాలనే ఏకైన లక్ష్యంతో ఏర్పాటు చేసిన సంఘం ద్వారా ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించామన్నారు. సంఘం స్థాపించి 28సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి గిరిజనులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాన్యానాయక్, ఠాకూర్‌నాయక్, సామ్యానాయక్, గోపాల్‌నాయక్, పాండునాయక్, వినోద్‌నాయక్, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **Gouni Chandrakala** is the owners H.No. 2-62, Land admeasuring 819.44 Sq.yds., situated at Alawala Village, Paddamandadi Mandal, Mahabubnagar District who acquired the same vide Registered settlement Deed No. 5089/2024, Dated 15-05-2024.

Whoever has got any claims or rights over the above mentioned property please Contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from Date of publication of this notice.

శివాలయ అభివృద్ధికి విరాళం

మరికల్, జూన్ 26: మండల కేంద్రంలోని పాత కురుమగేరిలో గల శివాలయం అభివృద్ధికి మండల కేంద్రానికి చెందిన చాకలి బుచ్చన్న బుధవారం కమిటీ సభ్యులకు రూ.10వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో వీరశైవలింగాయత్ కమిటీ అధ్యక్షులు జగదీశ్, నాయకులు అయ్యప్ప, శివకుమార్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న వీంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

పాలమూరు, జూన్26: స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రపంచ మాదక ద్రవ్యాల దినోత్సవం సందర్భంగా ఎంబీఏ విద్యార్థులకు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు డా.అర్జున్‌కుమార్ అవగాహన కల్పించారు. యువత మత్తుకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా ఫార్మసీ కళాశాల విభాగాధిపతి డా.వీంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డా.నాగసుధ, జావేద్‌ఖాన్, డా.అరుంధతిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీఎస్ కళాశాలలో..

పాలమూరు, జూన్26: మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దని, మద్యపానం, ధూమపానం కన్నా డ్రగ్స్ వినియోగం చాలా ప్రమాదకరమని స్థానిక ఎంపీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మావతి అన్నారు. బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కోస్గిలో..

కోస్గి, జూన్ 26 : మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కోస్గి ఎస్సై నరేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, అనర్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రామకృష్ణ. నరసింహ, జహంగీర్, అధ్యాపకులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు

నారాయణపేట టౌన్, జూన్ 26: సీజనల్ వ్యాధులు రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, పట్టణాల్లో శానిటేషన్ పెంచాలని, రోడ్లు, డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో వంటగదులు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ జిల్లాలో మలేరియా, డెంగ్యూ కేసులు లేవని, మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయడం, వీధుల్లో పాగింగ్ చేపట్టాలన్నారు. డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో క్యాంపులు ఏర్పాటు చేసి శానిటేషన్‌పై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, డీఆర్డీవో రాజేశ్వరి, డీడబ్ల్యూవో నర్సింహారావు, ఏఎస్‌డబ్ల్యూవో కన్యాకుమారి, పీవో ఎంహెచ్ ఎన్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి

మాట్లాడుతున్న సాయికుమార్

నారాయణపేట టౌన్, జూన్ 26: నీట్ పరీక్ష నిర్వహణ, ఫలితాలపై విచారణ జరిపి, నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అద్నాన్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలో గురువారం జరిగే స్టూడెంట్ మార్చ్‌లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు.

కనీస వేతనం అమలుచేయాలి

నారాయణపేట, జూన్ 26: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం రూ. 21వేలు అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా నాయకులు హన్మంతు, సాయిలు బుధవారం మున్సిపల్ కమిషనర్ సునీతకు వినతిపత్రం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

ఊట్కూర్, జూన్ 26: సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు కతలప్ప, కార్యదర్శి వెంకటేశ్వరమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏపీఎం నిర్మలకు వినతిపత్రం అందజేశారు.

సమయపాలన పాటించాలి

మక్తల్, జూన్ 26: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని జెడ్పీబాలుర ఉన్నత పాఠశాల జీహెచ్ఎం అనీల్‌గౌడ్ అన్నారు. బుధవారం ఇతర పాఠశాలల నుంచి బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి, ఘనంగా స్వాగతం పలికారు.

'ప్రైవేటు'లో ఫీజులు నియంత్రించాలి

పాలమూరు : తెలంగాణ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

పాలమూరు, జూన్ 26: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని విద్యాసంస్థల బంద్ విజయవంతం చేసినట్లు జిల్లా కన్వీనర్ సతీశ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహించి విద్యార్థులతో కలిసి రోడ్లపై నిరసన తెలిపారు. .

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, జూన్ 26 : నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇంతియాజ్ డిమాండ్ చేశారు. పుస్తకాలు, యూనిఫామ్‌ల పేరిట దందా చేస్తున్నారని, విద్యార్థుల నుంచి అధికంగా ఫీజు వసూలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలో పాఠశాలల బంద్ నిర్వహించారు.

మరికల్ మండలంలో..

మరికల్, జూన్ 26 : ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ప్రైవేటు పాఠశాలల బంద్, ప్రభుత్వ పాఠశాలల్లో తరగతులు బహిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

ధన్వాడ మండలంలో...

ధన్వాడ, జూన్ 26 : ధన్వాడలో బుధవారం ఏబీవీపీ నాయకులు పాఠశాలలను బంద్ చేయించారు. ఫీజు దోపిడీకి నిరసనగా పాఠశాల బంద్ చేయించినట్లు ఏబీవీపీ నాయకులు తెలిపారు.

మక్తల్‌లో..

మక్తల్, జూన్ 26 : మక్తల్‌లో పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఏబీవీపీ పిలుపు మేరకు ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా, ప్రభుత్వ పాఠశాలలకు ఏబీవీపీ నాయకులు వెళ్లి తరగతుల ను బహిష్కరించారు.

అధిక ఫీజులు వసూలు చేయొద్దు..

ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేయవద్దని ధర్మ సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు దశరథ్ కుమార్ డిమాండ్ చేశారు.

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, జూన్ 26: ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాయికుమార్ ఆరోపించారు. ఏబీవీపీ నాయకులు బుధవారం జడ్చర్లలో విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మాగనూరు మండలంలో..

మాగనూరు, జూన్ 26: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ మండల అధ్యక్షుడు సాయిగౌడ్ అన్నారు. మండలంలో బుధవారం పాఠశాలల బంద్ నిర్వహించారు.

నారాయణపేట : మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

జడ్చర్లటౌన్, జూన్26: జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని చౌరస్తాలో రోడ్డుపక్కన ఓ గుర్తు తెలియని వ్యక్తి (50) లభ్యమైంది. బుధవారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, వివరాల కోసం ఆరా తీస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

బాలానగర్, జూన్ 26: మండలంలోని మాచారం తండాకు చెందిన ఆర్యానాయక్ (38) మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై బుధవారం ఎస్సై తిరుపాజీని సంప్రదించగా తమకు సమాచారం లేదన్నారు.

వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

జడ్చర్ల టౌన్, జూన్26: మండలంలోని ఉదండాపూర్ గ్రామానికి చెందిన మల్లయ్య(55) అదృశ్యమైనట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మల్లయ్య పొలానికి వెళ్తున్నానని ఈనెల 24న వెళ్లి తిరిగిరాలేదు. దీంతో అతని కోసం ఎంత గాలించినా ఆచూకీ లభించలేదని కుటుంబసభ్యులు బుధవారం జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పార్కింగ్ చేసిన బైక్ చోరీ

జడ్చర్లటౌన్, జూన్26: జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్‌లో పార్కింగ్ చేసిన ఓ బైక్ చోరీకి గురయ్యింది. తిమ్మాజిపేట మండలం బుద్ధ సముద్రం గ్రామానికి చెందిన రాజు, ఈ నెల 18న రాత్రి జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్‌లో బైక్ పార్కింగ్ చేసి బాత్‌రూంకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి పల్సర్‌బైక్ కనిపించలేదు. దీంతో బుధవారం జడ్చర్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక టిప్పర్ పట్టివేత: కేసు నమోదు

జడ్చర్లటౌన్, జూన్26: జడ్చర్ల మండలం నక్కలబండ తండా శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. బుధవారం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా మహబూబ్‌నగర్ వైపు వెళ్తున్న ఇసుక టిప్పర్‌ను తనిఖీ చేయగా, అనుమతిపత్రాలు లేకపోవడంతో టిప్పర్‌ను స్వాధీనం పోలీస్‌స్టేషన్‌కు తరలించామని, ఈ మేరకు ఇసుక టిప్పర్ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సమిష్టిగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

భూత్పూర్, జూన్ 26 : అధికారులు, కౌన్సిలర్లు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, అధికారులు పలు అంశాలపై చర్చించారు. మున్సిపాలిటీలోని ఇండ్లకు ట్యాక్స్ అధికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, ఈ విషయమై ఎమ్మెల్యే, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో తీర్మానం చేశారు.

రైతుకు భరోసా ఎప్పుడు?

నారాయణపేట రూరల్, జూన్ 26: వానకాలం పంట సాగుకు ప్రభుత్వం ఇప్పటి వరకు రైతుభరోసా ప్రకటించలేదని, ఎప్పుడు ఇస్తారో స్పష్టం చేయాలని బీఆర్ఎస్ నారాయణపేట మండల అధ్యక్షుడు వేపూరి రాములు డిమాండ్ చేశారు. బుధవారం పేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు పంటల సాగుకు సన్నద్ధమవుతున్నప్పటికీ పంట పెట్టుబడి కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వలేదని, ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాకు రెండు విడుతలుగా రూ.10వేలు రైతుబంధు కింద ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేస్తే ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా, రుణమాఫీ చేయనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు రవినాయక్, మోహన్, బాల్‌రెడ్డి, నార్యానాయక్ పాల్గొన్నారు.

ఆర్ఐ అక్రమాలపై ఫిర్యాదు

బాలానగర్, జూన్ 26: విధుల్లో అక్రమాలకు పాల